## మీ పిల్లలకు ఇలాగే చెప్తారా ?

### సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

మునిపల్లి, డిసెంబర్ 18 : తాటిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు సరిగ్గా చదవకపోవడంతో సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులపై మండిపడ్డారు. సోమవారం మండలంలోని తాటిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలను ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాధికారి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ మీ పిల్లలకు చదువురాకపోతే ఇలాగే వదిలేస్తారా అంటూ ఉపాధ్యాయులపై అగ్రహం వ్యక్తం చేశారు. పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు పదే..పదే సూచించినప్పటికీ నిర్లక్ష్యం తగదన్నారు. పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించి అర్థం కాకపోతే అర్థం అయ్యే వరకు భోదించి పదో తరగతిలో మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, సమయపాలన పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైన సరే చర్యలు తప్పవన్నారు.

**మెరుగైన భోజనం వడ్డించాలి**

మండలంలోని కస్తుర్బాగాంధీ బాలికల పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు రుచికరమైన భోజనం వడ్డించాలని పాఠశాల ప్రిన్సిపాల్‌కు డీఈవో సూచించారు. బాలికల హాస్టల్లో ఉపాధ్యాయులు నిత్యం విద్యార్థులకు అందుబాటులో ఉండలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మునిపల్లి ఎంఈవో దశరథ్, కసుర్బాగాంధీ ప్రిన్సిపాల్ కవిత ఉన్నారు.

# అధికారుల తీరు మారాలి

- మారకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం
- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అగ్రహం

మునిపల్లి,డిసెంబర్ 18 : ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శైలజాశివశంకర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభమైన అనంతరం ఆయ శాఖల అధికారులు వారి వారి ఎజెండాలను చదివి వినిపిస్తున్న క్రమంలో కొంతమంది సర్పంచులు, ఎంపీటీసీలు పలు శాఖల అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నిసార్లు చెప్పినా అధికారులు తీరు మర్చుకోవడం లేదని, విధుల్లో నిర్లక్ష్యం వహించే మండలంలోని ఆయా శాఖ ల అధికారుల తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. సర్వసభ్య సమావేశం ఉందని వారం రోజుల ముందు సమాచారం ఇచ్చినప్పటికీ అధికారులు హాజరుకాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శైలజాశివశంకర్

**ఐసీడీఎస్ అధికారుల ఇష్టా రాజ్యం**

మండలంలో ఐసీడీఎస్ అధికారులు ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నట్లు మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మండల పరిషత్ అధ్యక్షురాలు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ అధికారులు వారి ఎజెండాను చదివి వినిపిస్తున్న క్రమంలో పలు గ్రామాల సర్పంచ్‌లు సంబంధిత అధికారిని నిలదీశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో కుల్లిపోయిన గుడ్లు సరఫరా చేస్తున్నా సంబంధిత కాంట్రాక్టర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. మండలంలో ఐసీడీఎస్ అధికారుల నిర్లక్ష్యంతో బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. అందుకు స్పందించిన ఎంపీపీ సంబంధిత అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మీనాక్షిసాయి కుమార్, పీఏసీఎస్ చైర్మన్ పద్మాదుర్గయ్య, వైస్ ఎంపీపీ ఖమ్రోద్దీన్, ఎంపీడీవో, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగసంస్థ)

**24641-సంగారెడ్డి బైపాస్ రోడ్ శాఖ**
ఇం.నం. 4-7-33, బైపాస్ రోడ్, సంగారెడ్డి
ubin0824640@unionbankofindia.bank

**స్వాధీనతా ప్రకటన**
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}
(స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా 28.02.2023 నాటికి నోటీసులో తెలిపిన మొత్తం మరియు దానిపై తదనంతర వడ్డీ మరియు ఛార్జీలు కలిపి తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/కో-అప్లికెంట్/గ్యారంటార్/తనఖాదారు : **శ్రీ కుంచాల మాధవ మరియు శ్రీ కుంచాల రాజశేఖర్‌**లను కోరుతూ **20.03.2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **13 డిసెంబర్, 2023**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 30-09-2023 నాటికి **రూ. 11,25,344.92/- (పదకొండు లక్షల ఇరవై ఐదు వేల మూడు వందల నలభై నాలుగు రూపాయల తొంభై రెండు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**
తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి టౌన్ & జిల్లా, కల్వకుంట వద్ద సర్వే నం.203/5 (పాత) & 203/3 (కొత్త)లో 200 చ.గజాల విస్తీర్ణం, ఖాళీ ప్లాట్ నం. 51/పార్ట్/ఎ(65 చ.గజాలు), ప్లాట్ నం. 51/పార్ట్/బి(135 చ.గజాలు) పై భూమి మరియు భవనం యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** 33 అడుగుల వెడల్పు రోడ్, **దక్షిణం:** ప్లాట్ నం. 50&49, **తూర్పు:** ప్లాట్ నం. 52, **పడమర:** 33 అ. వెడల్పు రోడ్.

**తేది: 13.12.2023,**
**ప్రదేశం: హైదరాబాద్**
**సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**సంగారెడ్డి బ్రాంచ్ (గతంలో ఆంధ్రాబ్యాంక్)**
(5-2-29 శ్రీ సిద్ధలింగ కాంప్లెక్స్, మెయిన్ రోడ్, సంగారెడ్డి-502001)

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/8(6)}

**దిగువ వారికి** **తేది: 08-11-2023**
**రుణగ్రహీత:** M/s. మోనిష్ ఫ్యూయల్ స్టేషన్, ప్రొప్రయిటర్: శ్రీమతి గంగుల లావణ్య, చిరునామా: 14-81/60/1, ప్లాట్ నం.26, మల్లికార్జున నగర్, రాఘవేంద్ర కాలనీ బస్టాప్ ఎదుట, బీరంగూడ అమీన్‌పూర్, సంగారెడ్డి,
**కో-ఆబ్లిగెంట్/ హామీదారు/ తనఖాదారు:** శ్రీ రాజ్ మాణిక్ రెడ్డి (A రాజిరెడ్డి) తండ్రి జోగి రెడ్డి, చిరునామా-ఫ్లాట్ నం. 501, సుఖకర్త రెసిడెన్స్, పోతిరెడ్డిపల్లి, సంగారెడ్డి
**సర్/మేడమ్,**
**విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు బకాయిపడిన మొత్తము రాబట్టుకొనుటకు శ్రీ రాజ్ మాణిక్ రెడ్డికి చెందిన ఆస్తి యొక్క విక్రయం.**
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సంగారెడ్డి బ్రాంచ్, 5-2-29 శ్రీ సిద్ధలింగ కాంప్లెక్స్, మెయిన్ రోడ్, సంగారెడ్డి-502001, సెక్యూరిటీ క్రెడిటార్ ఇందులో నిర్దిష్టపరచిన సమయంలోగా బకాయిలు చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **16-06-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నిర్దిష్ట కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి **2-11-2023**న సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు మీరు బకాయి మొత్తం చెల్లించలేదు. అందువల్ల ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తి విక్రయించుట తప్పనిసరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో సహా ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.
అందువల్ల అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీలోగా బ్యాంక్ ద్వారా భరించబడిన తదనంతర వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా బ్యాంక్‌కు బకాయి మొత్తం మీరు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం కొరకు ఏ విధమైన తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో తెలిపిన క్లాసిఫికేషన్: ఇంటర్నల్ ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

**ఆస్తి షెడ్యూల్**
**ఆస్తి 1:** రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్ ఎట్ సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సంగారెడ్డి, ZPP మెదక్ ఎట్ సంగారెడ్డి, MPP సంగారెడ్డి, ఎ.పి. మెదక్ జిల్లా, సంగారెడ్డి టౌన్ మునిసిపల్ పరిధిలో సంగారెడ్డి టౌన్ రాజంపేట్ వద్దగల సర్వే నం. 387లో 560 చ.గజాల విస్తీర్ణం, ఖాళీ ప్లాట్ నం.65. **ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం. 64, దక్షిణం: ప్లాట్ నం.66. తూర్పు: ఇతరుల భూమి, పడమర: 40' వెడల్పు రోడ్డు.
**ఆస్తి 2:** రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్ ఎట్ సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సంగారెడ్డి, GP పోతిరెడిపల్లి పరిధిలో తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, సంగారెడ్డి మండలం, పోతిరెడ్డి పల్లి గ్రామం వద్దగల 105.95 చ.మీటర్లకు సమానమైన 126.73 చ.గజాల విస్తీర్ణం, సర్వే నం. 7లోని ఖాళీ ప్లాట్ నం. 2/పార్ట్. **ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం. 2/పార్ట్, దక్షిణం: ప్లాట్ నం.3, తూర్పు: ప్లాట్ నం. 13, 14, 14/A, పడమర: 20' వెడల్పు రోడ్డు.

**ప్రదేశం: సిద్దిపేట, తేది: 08-11-2023** **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

## బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీ అధికారి సురేశ్

న్యాల్‌కల్, డిసెంబర్ 18: అధికారుల పనితీరుతో ఇబ్బందులకు గురవుతున్నామని న్యాల్‌కల్ మండల ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. సోమవారం న్యాల్‌కల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంజమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో మండలంలోని రేజింతల్, మెటల్‌కుంట, కల్‌బేమల్, చినిగేపల్లి గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ మండల పంచాయతీ అధికారి సురేశ్ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల కోసం ముడుపులు చెల్లిస్తే నే పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. దీంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించలేకపోతున్నామని వాపోయారు.

ప్రజాప్రతినిధిగా ఉండి తన స్వగ్రామంలోని వార్డులో వేలాడుతున్న విద్యుత్ తీగాలను సరిచేయాలని ప్రతి సమావేశంలో మొరపెట్టుకున్నా నేటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అభివృద్ధి పనులకు బిల్లులు వస్తాయా అంటూ సర్పంచులు సంబంధిత పంచాయతీరాజ్ ఏఈ కృష్ణాజ్యోషిని అడగ్గా.. జిల్లా అధికారులు అందుకు ఆమోదం తెలిపారని, చేపట్టిన పనులకు దశల వారీగా బిల్లులు వస్తాయన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని ఏకైక ఉస్మానియా పీజీ కళాశాలను యూనివర్శిటీ అధికారులు ఎత్తివేసేందుకు ప్రయత్నిస్తున్నారని హద్నూర్ పీఏసీఎస్ చైర్మన్ జగన్నాథ్‌రెడ్డి తెలిపారు. అందరికీ అందుబాటులో ఉన్న స్థానిక కళాశాలలో కో-ఎడ్యుకేషన్‌ను ఏర్పాటు చేసి, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ కెమిస్ట్రీ, ఎమ్‌కాం కంప్యూటర్ వంటి కోర్సులు ప్రవేశపెడితే ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులకు ఎంతో మే లు జరుగుతున్నదన్నారు. పీజీ కళాశాల ఎత్తివేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చేస్తామని మండల పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో ఎంపీడీవో వెంకట్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాజీరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సాబేర్‌హుస్సేన్, ఎంఈవో మారుతీరాథోడ్, ఏవో లావణ్య, ఎపీఎం కుమార్, ఎంపీటీసీలు చంద్రన్న, శ్రీనివాస్‌రెడ్డి, విజయలక్ష్మి, శివనంద, సర్పంచులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌కు 108 అర్జీలు

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 18 : అధికారులందరూ ప్రజావాణి కార్యక్రమానికి నిర్ణీత సమయంలోగా హాజరుకావాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అర్జీదారులు తమ ఫిర్యాదులను అందజేసి సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.



అదనపు కలెక్టర్‌కు అర్జీలు అందజేస్తున్న అర్జీదారులు

ప్రజావాణిలో మొత్తం 108అర్జీలు అందగా, అందులో 83రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, మిగతా 25అర్జీలు వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయినందున శాఖపరమైన కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రైస్తవులకు విందు భోజనలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, వారికి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్వో నగేశ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తాం

రామచంద్రాపురం, డిసెంబర్18 : అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. భారతీనగర్ డివిజన్‌లోని ఎల్ఐజీ గ్రౌండ్‌లో డివిజన్ పాస్టర్స్, ఇవాంజెలిస్ట్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు.



ఎల్ఐజీలోని సెమీక్రిస్మస్ వేడుకలో బాలుడికి కేక్‌ని తినిపిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## ఆరోగ్యమంత్రిని కలిసిన నాయకులు

మునిపల్లి, డిసెంబర్ 18 : వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సోమవారం గుల్బర్గా దర్గాలో ప్రార్థనలు పూర్తి చేసుకొని హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో బుధేరా చౌరస్తాలో ఉన్న తాజ్‌దాబా వద్ద ఆగారు. అక్కడికి కాంగ్రెస్ నాయకులు తరలివచ్చి మంత్రిని కలిసి పూలమాల, శాలువాతో సన్మానించారు.





రాంరెడ్డిబావిగ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయ వార్షికోత్సావానికి గురుమాధవానందసరస్వతీ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. వార్షికోత్సవంలో పాల్గొని శ్రీరాముడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. **- గుమ్మడిదల, డిసెంబర్ 18**